# హోమగుండం

అంగర వెంకటకృష్ణారావు

మిన్నీకి నాలుగేళ్ళు. తెల్లని శరీరం. మిలమిల మెరిసే పెద్ద కళ్లు –

మిన్నీ చిరునవ్వు నవ్వినా – బుంగ మూతి పెట్టినా చూడ ముచ్చటగా ఉంటుంది–

తీర్చిదిద్దినట్టున్న ఆ పిల్ల శరీరం ఆరోగ్యాన్ని చిమ్ముతూంటుంది.

కిండర్ గార్డెను బళ్ళో ఆర్నెల్లక్రితం ప్రవేశించిన మిన్నీ, తుప్పున బంతిలా తుళ్ళుతూ ఆడుకునే మిన్నీ, ఆ యింటి వెలుగైన మిన్నీ, అదార్తుగా కళ్ళు మూసింది. రాత్రి పన్నెండైంది.

చాలా బాధపడి ప్రాణం విడిచింది.

'డాక్టర్! నా మిన్నీని బతికించవా? తండ్రి గోపాల్ డగ్గుత్తికతో అన్నాడు తల్లి లత నోటంట మాటలేదు. ఆమె మిన్నీ తలదగ్గిర కూచుని వెక్కి వెక్కి యేడుస్తూంది.

డాక్టరు కార్లో మిన్నీ తల వొళ్లో పెట్టుకుని లత కూర్చుంది. వెనక స్వంత కార్లో గోపాల్ బైల్దేరేడు. వెనకసీట్లో పనిమనిషి దేవుడమ్మ కూచుంది.

ఆస్పత్రి ఆవరణలోకి కార్లు ప్రవేశిస్తూంటే గంటస్తంభంమీద గడియారాలు పావుతక్కువ పన్నెండు చూపిస్తున్నాయి. పది నిమిషాల్లో మరోయిద్దరు పెద్దడాక్టర్లు వచ్చారు. వాళిద్దరూ గోపాల్ స్నేహితులే.

మిన్నీని వెంటనే ఆపరేషను గదిలోకి తీసుకెళ్ళేరు. కాని పాప తిరిగి ప్రాణలతో బైటికి రాలేదు.

ఆ అర్ధరాత్రి చీకటి అలా శాశ్వతంగా నిల్చిపోయినట్టనిపించింది తల్లి లతకి. గోపాల్ జీవంలేని కూతురు బొందె వేపే చూస్తూ కొయ్యబారిపోయాడు.

"చాలా తీవ్రమైన 'ఫుడ్ పాయిజను' వల్ల యీ పాప పోయింది–"

డాక్టర్లందరూ యేకగ్రీవంగా ప్రకటించేరు.

"ఫుడ్ పాయిజన్! అంటే? అంతా ఆ ఆహారమే తిన్నాం. అర్థంకాదు–" తల వేడెక్కి గోపాల్ అనుకున్నాడు.

"చాలా తీవ్రమైన విషం అయుండాలి. అసలు యే టెస్టులూ చెయ్యలేదు. చాలా వేగం పోయింది. పోస్టుమార్టెమ్ పరీక్ష చేస్తే పూర్తివివరాలు తెలుస్తాయి..." డాక్టర్.

"నో డాక్టర్... అలాంటివేవీ తలపెట్టకండి– నేను భరించలేను. ఎవాయిడ్ యిట్ – ప్లీజ్..." గోపాల్ ప్రాధేయపడ్డాడు.

డాక్టర్లు సానుభూతి ప్రకటించి శవాన్ని తీసుకువెళ్ళమన్నారు.

తల్లిగుండెలో అగ్నిపర్వతం రగిలింది. ఆవిడ చదువుకున్నది. శ్రీమంతులయింట్లో పుట్టింది. శ్రీమంతుల యిల్లు మెట్టింది. ఆస్పత్రిలో అందరియెదుటా హోరని యేడవలేక పోయింది. గోపాల్‌కి ఆమె పరిస్థితి తెలుసు. నిమ్మళంగా ఆమె దగ్గిరకెళ్ళి చెయ్యి పట్టుకోబోయాడు. ఆమె కాస్తదూరంగా జరిగింది.

దేవుడమ్మ శవాన్ని భుజంమీద వేసుకుంటూ జలపాతంలా యేడ్చింది.

ఏమైతేనేం, ఆ యింటి దీపం ఆరిపోయింధి.

దీపం ఆరిపోడానికి పెద్ద కారణం అక్కర్లేదు. రివటుగాలి చాలు. కాని యీ చిట్టిదీపం ఆరిపోడానికి పెనుతుఫానే కారణం. మిన్నీ అగ్నిగుండంలోపడి భస్మమైంది.

* * *

మూడు రోజులు రాత్రులూ గడిచేయి. గోపాల్ లతవేపు చూశ్ళేదు. ఆమె అతని దగ్గరికి రాలేదు. వీళ్ళిద్దరితోటే యేదైనా చెప్పవలసి వచ్చినప్పుడు, దేవుడమ్మ తల దించుకునే, తడబడుతూనే చెప్తూంది. రోజులు బరువుగా దొర్లుతున్నాయి.

గోపాల్ ఇంట్లో భోంచెయ్యడం లేదు. లత అసలు భోజనమే చెయ్యడం లేదు. దేవుడమ్మ రెండు మూడుసార్లు కాఫీ తెస్తే విసిరికొట్టింది.

నిజానికి దేవుడమ్మకూడా తిండితినడంలేదు. ఇంటికి వెళ్ళడమే లేదు. రెండు మూడుసార్లు ఆమె భర్త జోసెపువచ్చి పిల్చేడు. సచ్చినోళ్ళతో బతినోళ్ళూ సస్తారా – రా ఇంటికి. అసలు నువ్వే సావాల్సిందే దొంగ ...' అని తిట్టేడు.

మరోసమయంలో అయితే దేవుడమ్మ మొగుణ్ణి అచి లెంపకాయకొట్టేది. కాని ఇప్పుడు కుమిలీ కుంగిపోతూంది. అతనికి జవాబే చెప్పలేదు.

నాలుగోరోజు ప్రసన్న వచ్చేడు. అతనూరికెళ్ళి అదేరావడం. తోవలో దేవుడమ్మ అవుపించి మిన్నీ పోయినట్టు చెప్పింది. ప్రసన్న నిర్ఘాంతపోయేడు.

ప్రసన్న యూనివర్శిటీ లెక్చరరు. యూనివర్శిటీ యేర్పాటుమీద ఇంగ్లండులో రెండేళ్ళు ఉన్నతవిద్య అభ్యసించి వచ్చేడు. కాలేజీలో చదువుకుంటున్నప్పుడు అతను, లత అన్నయ్యా సహాధ్యాయులు.

ప్రసన్న చాలా నాజూగ్గావుంటాడు. ఉన్నత విద్యవల్ల అతని మాటతీరులో వొక 'పాలిష్' కనిపిస్తుంది. అతనికి చిన్న హాస్యధోరణి, ముఖ్యంగా స్త్రీలని నవ్వించే హాస్యధోరణి వుంది. అతను



ఇంగ్లీషు మాట్లాడుతూంటే వినసొంప గా
వుంటుంది.

గోపాల్ వుద్యోగరీత్యా ఆవూరు వ చ్చి
నప్పుడు ముందుగా అతనికే "క్లబ్బు" లో
ప్రసన్నతో పరిచయమైంది. అతన్ని ' కి
ఇంటికి ఆహ్వానించినప్పుడు తమా షా
జరిగింది.

'ఇతను నా మిత్రుడు ప్రస .. '
అంటూ ప్రసన్నని లతకి పరిచ యం
చెయ్యబోయేడు. కాని లత అ ...
వారించి 'ఉండండి. నేనే ఇతణ్ణి మి కు
పరిచయంచేస్తా' నంది.

'అల్ రైట్ ! మీరిద్దరూ దెబ్బల ...
కోకండి. నేనే మీ ఇద్దర్నీ వొకర ...
రికి పరిచయంచేస్తా...' ప్రసన్న.

ముగ్గురూ నవ్వుకుంటూంటే వి ...
ఆశ్చర్యంగా నిల్చుండిపోయింది.

మిన్నీకి 'అంకుల్ ప్రసన్న' నచ్చే ...
అతని కళ్ళల్లో పిల్లల్నీ, యౌవనం లో
వున్న స్త్రీలనీ ఆకర్షించే శక్తివుంది.

'అంకులు' 'కజిను' అనే ఇంగ్లీషు
పదాలు ఏ మహానీయుడు కనిపెట్టాడో
గాని, ఆ సమ్మంధం అమ్మ తరపైనా
కావచ్చు, అబ్బతరపైనా కావచ్చు. ఏ
సమ్మంధం లేనివాళ్ళకికూడా, ఏ సమ్మం
ధం అయినా సరిపోతుంది.

మిన్నియెడల 'అంకుల్ ప్రసన్న'కి
అత్యంత ప్రేమ. అంచేత ఆ పిల్ల మరణ
వార్త అతనికి పెద్ద షాకు తగిలించింది.

"మిన్నీ ! ఆ! పోవడమే! ఎలా ?
కారణం ?" ప్రసన్న ప్రశ్నలవర్షం కురిపిం
చేడు.

"పోయింది సార్. చుక్కలాటి పిల్ల.
నా దగ్గర వొకతే చేరిక. ఎప్పుడోగాని
తండ్రిదగ్గిరుండేదికాదు. తల్లిదగ్గిర చేరికే
లేదు. నన్నెందుకు వదలకుండా తిరి
గిందో ! నే నెందుకంత చనువిచ్చేనో !
ఈ బాధంతా నాకు రాసి పెట్టేడు
దేవుడు-' దేవుడమ్మ కంటనీరు పెట్టింది.

'సరే దేవుడమ్మా. ఎలా పోయింది
జ్వరమొచ్చిందా ?'

'లేదుసార్. ఏదో ఫుడ్డు పాయిజే
నట"

'ఆ ... ఫుడ్ పాయిజన్ ! ఆ రాత్రి
యేంతింది ? అందరూ తిన్న ఆహారమే
తిందా ? లేక అదనంగా యేమైనా
తిందా ... ?"

దేవుడమ్మ తడబడింది. ఏదో జ్ఞాపకం
తెచ్చుకోబోయింది. కాని మళ్ళీ సర్దు
కుంది.

'అందరూ తిన్నదేనండి. ప్రత్యేకంగా
యేదీ తినలేదు సార్'

"నేను నమ్మలేను ..."

ప్రసన్న తిన్నగా గోపాల్ ఇంటికి
వెళ్ళేడు.

'మిన్నీ పోయింది' గోపాల్ నిశ్చ
లంగా అన్నాడు.

లత ప్రసన్నని చూళ్ళేక కళ్ళుదించేను
కుంది. మరుక్షణం అతని భుజంమీద
వొరిగిపోయి, హోరని యేడ్చింది.

అతను వెళిపోతూంటే గోపాల్ అతని

వేపు ఓరకంటితో తదేకంగా చూస్తున్నాడు.

♦ ♦ ♦

ఆ ఇంట్లో కొన్ని రోజుల్నించీ వాతావరణం బాగులేదు. ఆ పద సమయంలో పులిగాంభ్రింపువిన్న గొర్రెలా తాత్కాలికంగా అంతా వొకటయేరు.

గోపాల్ ప్రసన్నలమధ్య పెద్ద ఘర్షణ జరిగింది. నిజానికి గొడవంతా గోపాలే చేశాడు. ప్రసన్న లోలోపలె బాధ పడ్డాడు.

నెలరోజులై ప్రసన్న వాళ్లింటికి వెళ్ళడంలేదు. లత అతనికి చాలాసార్లు ఫోన్ చేసింది. ఆమె యెంత బతిమాలినా వెళ్ళలేదు. ఆమె ప్రతి ఆహ్వానాన్నీ "సారీ" అని వినయంగా తిరస్కరించేడు.

కాని మిస్నీ అదార్తుగా పోయిందని తెలిసి అతనికింక ఉండబట్టలేదు. వెళ్లి తలిదండ్రుల్ని పరామర్శించి వచ్చేడు.

తన స్టడీలో కూచుని అనుకొంటున్నాడు ప్రసన్న.

గోపాల్ పెద్ద ఉద్యోగం చేస్తున్నాడు. కాని అతనిది యెంత సంకుచిత బుద్ధి. లత నాకు కొత్తకాదు, నా సహాధ్యాయని చెల్లెలు. మేం కాలేజీలో చదువుకు రోజుల్లో యెక్కడికి వెళ్ళినా లత మా వెంటవచ్చేది. నిజం. ఆమె నాతో యెందుకు కలివిడిగా వుండకూడదు? ఆమెకి నామీద ఆప్యాయత వుంది. అతను ఇంట్లో లేనప్పుడు నేను వాళ్ళింటికొస్తున్నానని, లతనీ మిస్నీని పిక్చర్లకి, షికార్లకి తీసుకెడుతున్నాననీ తెలిసింది. మిస్నీయే చెప్పింది సంతోషంగా, అమాయకంగా – "అంకులు, అమ్మ నేను పిక్చరుకెళ్ళాం. బీచికెళ్ళాం, సండే అన్నవరం వెళ్ళాం" ఈ మాట లతనికి చికాకు కలిగించేయి.

లత నా వేపు చూసిన ప్రతి చూపునీ, నాతో అన్న ప్రతి మాటనీ అపార్థం చేసుకున్నాడు. సిల్లీ ఫెలో – అతనికి తెలీదు– నేను స్టూడెంటుగా వున్నప్పుడు లతనెన్నో సార్లు కిస్ చేశా. పెద్ద పదవిలో వుండగానే సరా. దానికి తగ్గ విశాల హృదయం కావాలి.

ఆనాడు నాతో అసహ్యకరంగా ప్రవర్తించేడు. లత యెంత వారించినా, తన హోదాకి, చదువుకీ తగని మాటలన్నాడు. నిన్ను షూట్ చేస్తానన్నాడు. మీ రిద్దరూ యెముక ముక్క కోసం కుక్కల్లా యెందుకు కీచులాడుతారని లత యెంత గోలపెట్టినా, ఒళ్ళు తెలీక నన్ను "గెటవుట్" అన్నాడు – ఇడియట్.

నిజం. ఈర్ష్య అతని గుండెల్ని కాల్చింది. అనుమానం పిచ్చివాణ్ణి చేసింది. నన్ను చంపుదామన్న వుద్దేశం అప్పుడే కలిగింది. సమయంకోసం యెదురుచూస్తున్నాడు. అందుకే ఆ సాయంత్రం ఫోనుచేసి నన్ను డిన్నరుకి రమ్మన్నాడు. గతం మరిచిపోదాం అని నన్ను మభ్యపెట్టబోయేడు. లత చేత కూడా ఫోన్లో మాట్లాడించేడు. కాని నాకా సాయంత్రమే ప్రయాణం తగిలింది. ఎలాగో మనస్సమాధానం చేసుకుని, ప్రయాణం ఆపి డిన్నరుకి వెళ్ళవలసింది – కనీసం లతకోసమైనా. ఆ విషం నేనే తినవలసింది. బ్రహ్మచారి పోతే యేడ్చేవాడెవడు. ఒకవేళ లత రెండు కన్నీటిచుక్కలు రాల్చేదేమో. కాని – కాని – అమాయకురాలు – పసికందు – అందాలకుప్ప – మిస్నీకి ముట్టింది ఆ విషం. భగవాన్!

అతనికి తల తిరిగింది. సీసా తీసి గ్లాసులో పోసుకుని నీటుగా ఒక గుక్క మింగేడు హాలాహలంలా దిగింది. పాలమారి తలమీద ఎడంచేత్తో తట్టుకున్నాడు.

* * *

గోపాల్ – డ్రాయింగు రూంలో కూచుని విపరీతంగా తాగుతున్నాడు. సాయంత్రం తొమ్మిదైంది. కిటికీలోంచి తోటలోకి చూస్తున్నాడు. ఉండుండి అతని తలలోకి ఏవేవో ఆలోచనలొచ్చి, నాట్యంచేసి, ఒక్కసారి మాయమవుతున్నాయి. ఉండుండి అతనికళ్ళు చెమ్మగిల్లుతున్నాయి. మందు పని చెయ్యడంలేదు.

వరండామీంచి దేవుడమ్మ వెళ్ళిపోతూ అగుపించింది. ఆమెని గదిలోకి పిల్చి తలుపులు యెంత బాదినా – ఏడ్చి మొత్తుకున్నా – చచ్చినా – రాత్రంతా దేవుడమ్మతో గడపాలనిపించింది. కాని వెంటనే విరక్తి కలిగింది.



లత యెందుకు తలుపులు బాదుతు ం. ఎందుకేడుస్తుంది.

తను లేడీస్ క్లబ్బు మెంబర్గా అరక్ వెళ్ళి తిరిగి వచ్చిన వుదయం పక్క మీద వున్న జడపిన్ను చూసి వ డి పడింది.

'మిన్నీ-ఇది- యీ జడపిన్ను ాడీ పక్కమీద ఎలావచ్చింది ?'

'ఈ పిన్ను దేవుడమ్మ ి...' మిన్నీ


'నాకు తెలును. ఎలావచ్చింది ? వు డమ్మ రాత్రి మనింట్లోనే పడుకుందా '

'ఏమో. నేను పడుకునేవరకూ వ ం ట్లోనే వుంది. ఇప్పుళ్ళేదా ?'

'వెంటనే వచ్చి నామీది విరుచు కు పడింది, ప్రశ్నలతో, తిట్లతో నన్ను ి త వధ చేసింది. దేవుడమ్మని డిస్ మిస్ చేసానంది.

ఆ యీర్ష్య పోవట్టాన ఆరలేదు. అస లారనేలేదు. ఎందుకు యీర్ష్య. తను నన్ను ప్రేమించనేలేదు. తన మనసు ఆరోగ్ ప్రసన్నమీద వుంది. ఆ మోజు ఈనాటిదికాదు. ఈ మూడు నాలుగేళ్లూ యెలాగోనుసికింద నిప్పులా అణగివుంది. ప్రసన్న రాగానే అది తిరిగి పొగలురేగి నిగుర్లు చిమ్మి, మంటగాలేచింది. దేవు డమ్మ కారణంగా పుట్టిన యీర్ష్య నా మీద ద్వేషంగా మారింది. ఇది మనిషి కాదు. రాక్షసి. నన్ను విషంపెట్టి చంపి ప్రసన్నతోలేచి పోదామని పన్నాగం పన్నింది. ఆడది యంతకైనా తెగిస్తుంది. వాడూ అదీ కూడబలుక్కున్నారు. వ్యభిచా రిణికి రంకు మొగుడు చెప్పిందే వేదం.

పోనీ-ఆ విషపదార్థం నేనైనాతిన్నాను కాను. కాని-కాని-ముక్కు పచ్చలారని



మిన్నీ-నా ప్రాణం- నిష్కారణంగా తల్లీ కుతంత్రానికీ-ద్వేషాగ్నికీ బలైపోయింది. ఓహ్! భగవాన్ !

గోపాల్ టేబిలుమీద రెండు చేతుల్లో తల పెట్టుకుని బాధగా మూల్గి గేడు. అతనికి మనసులో మిన్నీ అవుపించి "డాడీ" అని పిల్చినట్లయింది, కట్టుతెగిన ప్రవాహంలా ఏడ్చాడు.

♦ ♦ ♦

లత పక్కగదిలో మంచం మీద బోర్లా పడుకుంది. దేవుడమ్మ వెళుతూ అమ్మా వెళుతున్నా అంది.

లత తలయెత్తి వోరగా చూసింది. ఆమె కళ్ళు నిప్పుల్లా వున్నాయి. వెనకాలే వెళ్ళి దేవుడమ్మని కత్తితో పొడవాలను కుంది. కాని ఆ పని తనకి చేతకాదని తెలుసు. వెల్లకిలా పడుకుని ఆలో చిస్తూంది.

ఇది దేవుడమ్మకాదు. దెయ్యంముండ దీని సంగతి నాకు డ్రైవరు పరదేశిముందే చెప్పేడు. కాని నేనంతగా పట్టించుకో లేదు. అదే గొప్ప పొరబాటు.

నల్ల శాణాపురాయిలావున్న దీని బల మైన శరీరానికో అందంవుంది. ఎర్రజీర లున్న దీని పెద్దకళ్ళతో మగాళ్ళని వల్లో వేసుకునే ఆకర్షణుంది, ఇది అణకువగా వుండగలదు. రేగిందంటే బూతులు తిడు తుంది. అసలు దీని జాతేవిటి! దండు లంజ.

ఈ రాక్షసి ఇద్దరు మొగుళ్ళని మార్చి, మూడోవాడు జోసెపుని పట్టింది. మొదటివాడు కసాయి దుకాణంలో పని చేసేవాడు. రెండోవాడు తోళ్ళసాయిబు. వాళ్ళు దీన్ని పెళ్ళాడలేదు. ఇదే వాళ్ళ నుంచుకుంది. ఇప్పుడు హోర్బరు దొర యింట్లో వంటచేసే జోసెపునుంచు కుంది. వీళ్ళుకాక దీనికింకా యెందరో! కారు నల్లని ముండ పాలతెల్లని పుల్ వాయిలు చీరకడితే దున్నపోతుకూడా రంభల్లా వుండడాని కవకాశం వుండని పించేది.

కాని యిది నాకే యెసరు పెడుతుం దని రవంతకూడా అనుమానించలేదు.

ఆనాడు సాయంత్రం చిన్ని ఆచూకి లభించినా, నా కళ్ళుమూసుకు పోయేయి. పనిమీద నేనూళ్లో కెళ్ళి తిరిగి వచ్చి నప్పుడాయన బాత్ రూంలో వున్నారు. ఇదికూడా అందులో దూరింది. ఇద్దరూ గుసగుసలాడుతూ నవ్వుకుంటున్నారు.

'దేవుడమ్మా !! ఎక్కడ ?'

'ఇదిగోనండీ-బాత్ రూంలో టవలు మార్చడానికెళ్ళా-'

అని దొంగచూపులుచూస్తూ, పైటు సర్దుకుంటూ, విస విస కిచన్లోకి పరుగెత్తింది.

అయినా మగాళ్ళని నమ్మకూడదన్న సంగతి తెలుసుకోలేకపోయా. ఆ రోజే దీన్ని మెడపట్టి గెంటువలిసింది. కాని ఈ పనిముండలు పనిమానేశాకా ఇంటి వాళ్ళమీద స్కాండల్సు లేవదీస్తారు.

వీళ్ళిద్దరికీ నేను అడ్డుగా తోచేను. ఇద్దరూకలిసి నా మీద విషప్రయోగం చేసి ఆ అడ్డు తొలగించుకుందా మనుకున్నారు. కాని-కాని-వీళ్ళ కుతంత్రానికి అశుభం శుభం తెలియని నా బిడ్డ-నా మిన్ని బలైపోయింది. మిన్నీ - మిన్ని ఎక్కడున్నావు నా చిట్టి తల్లీ - నీ కోసం నా అణువణువూ రంపపుకోత పడుతూందే తల్లీ-


అంత తిరిగి బోర్లాపడి, చేతుల్లో మొహం పెట్టుకుని, మంచం అదిరేలా కుదిలి కుదిలి యేడ్చింది.

* * *

దేవుడమ్మ తనయింటో పట్టెమంచం మీద కూచుని, బుగ్గమీద చెయ్యేసుకుని, నేలకేసి దిగులుగా చూస్తూంది. మిన్నిపోయిన దగ్గర్నించీ ఆమె మనసు సరిగాలేదు.

మిన్నీ! నా మీద నీకు కోపం వచ్చిందా ? మరెందుకు నన్ను విడిచి వెళ్ళేవు. అసలు నా దగ్గిర యెందుకంత చేరిక చేసేవు? నేనెందరిళ్ళల్లోనో పని చేసా. ఎందరు బిడ్డల్నో చేరదీసా. పిల్లలులేని గొడ్రాల్ని, నాకు పిల్లల తీపి లేదు. కాని నువ్వంటే నాకెందుకా యిది.

అసలీవు ప్రదానికంతటికి నీ మమ్మీ డాడీలే కారణం. నీ డాడీ నన్ను వెంటాడేడు. ఒద్దన్నా. చిన్న చిన్న చొరవలు చేస్తే 'ఏవిటండీ' అని నవ్వేసి వూరుకున్నా. పక్కమీద రాలిపోయిన ముండా దవిన్ను రామరావణ యుద్ధం రేపింది. ఇంట్లో వొక చిచ్చురేగుతూంటే, దీనికంతటికీ నేనే కారణవని, పని మానేస్తానంటే అయ్యగారొప్పుగుంటేనా. అనవరంగా అమ్మగారు యీర్ష్యతో బాధపడుతున్నారుగాని నువ్వు లేకపోతే ఈ యిల్లు ముక్కచెక్కలైపోతుందని నన్నుపోనివ్వలేదు. ...కసలేమానసం యెక్కువ. చెడీ అంటే ...డీ అనిపిస్తా. అమ్మగారు నానా తిట్లూ తిడుతూంటే-అయ్యగారు నోరు నొక్కుకుంటేం - అన్నీ పడ్డా. అమ్మగారు ఒకటి ...ండుసార్లు నన్ను వెసారుకూడా. కిమ్మనకుండా పడ్డా - ఎందుకు - ఆ భగవంతుడి ...డు. నా మానసం చంపుకొని. ఆ



అంగర వెంకటకృష్ణారావు

...ట్లన్నీ నీ కోసమేపడ్డా! మిన్నమ్మా - ...మీద మమకారం నన్ను మనిషిగా ...ర్చింది.

నా కళ్ళకి చాటులేదు. నా మనసు కని ...ట్టని రహస్యంలేదు. మీఅమ్మ, ప్రసన్న ...ఖు కలిసి నాకు విషం పెట్టదలిచేరు.

ఆ విషం నేను తిన్నా బావుండును. ...కిమాలిన నా బతుకు చెల్లిపోతే యేం ...ష్టం. కాని-కాని-ఆ విషం పసిదాన్ని, ...వుళ్ళాటి దాన్ని, నిన్ను పొట్టబెట్టుకుంది. ...న్నమ్మా-ఎక్కడున్నావుతల్లీ.

దేవుడమ్మ కంటికీమంటికీ ఏక ధారగా ...ంది.

♦ ♦ ♦

సాయంత్రం యేడున్నర. జోసెపు దొర యింట్లోవంట చేస్తున్నాడు. ఆయా మరియమ్మవచ్చి చేస్తున్న వంటలో కాస్త కాస్త రుచిచూస్తూంది.

'ఒరే యోసేపూ - నీ సేతి వంట మహాకమ్మగుంటదిరా ...!

జోసెపు పీకదాకా తాగున్నాడు. వాడు తాగితేగాని ఏ పనీ చెయ్యలేడు. అలా తాగినా వాడికి తెలివితప్పదు. ధోరణి మాత్రం పుడుతుంది. ఆ ధోరణి చాలా విషయాలు చెప్పేస్తాడు.

'నా వంటేవే మరియమ్మా! అత్తింటే సొరగానికూడా యెల్లొచ్చు - మరియమ్మ మీదికి జోగి చొరవసెయ్యబోయేడు.

మరియమ్మ రవికా, పైటా సర్దుకొని చెదరించుకుంది, "ఓరుండ్రా దిక్కుమాలోడా. నీకు యాలా పాలానేదు. దొరసానమ్మ సూత్తే నీకూ నాకూశమడా బగ్గొడద్ది - ఒరే యోసీపో - నీ వంటతో యెవ్వరైనా సొరగానికెల్లాల్రా.'

జోసెపు వులిక్కిపడ్డాడు. అమ్లైటు పడుస్తూ ఓసారి అలా నిలబడిపోయేడు. నిమ్మళంగా అన్నాడు నిట్టూరుస్తూ-

'పంపానే డార్లింగూ-కాని ఓ మడిసికింకో మడిసిని పంపా - మిస్టిక్కయి పోనాది-సారీ ...!

'అదేట్రో ...?'

'అచ్చెప్తే నిన్నూ నన్నూ వురికంబం యెక్కిత్తారే డియరూ'.

'నన్నెందుకురా - నువ్వేయెక్కూ. అచ్చరేగాని-సంగతి సెప్పురా ...' మరియమ్మ దగ్గరగావచ్చి ముద్దుగా అడిగింది.

'అదెవరే-ఆ దేవుడమ్మ ముండ-మరిప్పుడది నా పెళ్ళావా కాదా ...'

'ఔన్రా-కాదని యవుడన్నాడు-'

'ఔనా-పస్తేనుకుంటూన్న ముండ సరిగుండాలా? అయ్యగోరితో తిరుగుతాదా? లంజ! అయినా అదికేం రోగవే - రంబలాటి పెళ్ళావుండగా దీనిమీదకన్నా. సీత్తెరికీ-ఈ సదూకొన్నోళ్ళూ - పెద్దోళ్ళూ-పైకి మనుసులే-కానీ అవసరమొత్తే సెత్తకారి నాయాళ్ళవుతారు-సీ సీ!

నాకు డైవరు వరదేశన్న సెప్పాడే.

ఈనా పెళ్ళాం ముండ ఆళ్ళ అయ్యగోరి తిరుగుతోందని- నాకు రోస వొచ్చి కాన్నాల్లు సెప్పినూ కా-ఇన్లేదు. సిగ్గు మొతకా తన్నా. తంతే యింటికి ఎక్కడే వుండిపోయేది మళ్లీ మన పొ తగ్గేదాకా. నాకు సాలా రోసవొచ్చి. అయ్యగోరితో తిరుగుతోందని అ గోరూకొట్టారట.అదీపరదేశన్నే సెప్పే. మర్నేను వొకటే దీనైపోయేననుకో- దీన్నిపఫా సెయ్యాలనిపించింది. కాని పిట్టకేత్తే, గుండు పక్కనున్న పు తగిలిందే...

ఆయాలా యింటో డిన్నరంటు రాత్రి త్రానంది. పన్లోంచొచ్చేప్పుడు అటో దిక్కుమాల్న యిసం కలిపిన పుడ్డింగు తీసుకుని పెరట్లోంచి దానిగదిలో దూరా. నన్నెవ్వరూ సూళ్ళే.

"బలే-మాంచి పుడ్డింగే - ఇంద పదీ. నువ్వే తిను-ఎవ్వరికీకు - అయ్యగోరికసలే వొద్దు. ఆరు తింటే మళ్ళీ మళ్ళీ సెయ్యమని సంపుతారు." అని సెల్పులో రొట్టి పోయా.

అది తింటే అదే సస్తది. ఆడికెందు కెట్టొద్దన్నానో యెరికదా, రుసిగా వున్నె పతిది, యబిసారి ముండ రంకు మొగుడి కెట్టితీరుద్ది. ఆ రోకు అలాటిది. నీకు తెల్దా నవ్వేడు. "ఓ రూరుకోరా దొంగ సచ్చినా దిగా" మరియమ్మ కసిరింది. "సరేలేవే నువ్వా పతివ్రతవే... అది సచ్చినా-ఆడు సచ్చినా, మన ప్లాను ఓకే. ఇద్దరూ సస్తే మరీవోకే గాని-గాని నా పెళ్లాంముండ ఆ పిల్లకెట్టేసినాదిగావాల. ఆ పిల్ల దేవుడమ్మ గదిలో అన్నీ తింటాదంట. తల్లితో సెప్పొద్దంటాదట.

నానుమడికి ముండా వోణ్ణి కచ్చకొద్ది దాని పాణవో, ఆడి పాణవో - నేకపోతే ఆ యిద్దరి పానాలో తీద్దామని ప్లానేసా, కాని దేవుడికి బుద్దినేదే - ప సి దా యి పాణాలు తీసాడే-పాపం!

జోసెపు నిట్టూర్చేడు.

పెద్దవాళ్ళు రగిల్చిన యీర్ష్య అనే హోమగుండంలో పడి మల్లెపువ్వులాంటి మిన్నీ భస్మమైపోయింది,

●●●


దీపావళికి

పాఠకులకు మా శ్రేయోభిలాషులకు మా శుభాకాంక్షలు

# ఆయుర్వేదౌషధములనే ప్రోత్సహింపుడు

టలాగు, వైద్య సలహా ఉచితము.

# శ్రీ భుజంగరాయ వైద్యశాల

ప్రొప్రయిటర్సు: "భిషక్ శిరోమణి" పొన్నాడ పేరయ్యా అండ్ సన్సు

హెడ్ ఆఫీసు: తాళ్ళరేవు, తూర్పు గోదావరి జిల్లా.